సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 11 ఏప్రిల్ 2025

# ఆదాయం తగ్గి.. ఆదరణ కరవై..

- ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు
- ఆటోడ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం
- అటకెక్కిన ఏడాదికి 12 వేల ఎన్నికల హామీ
- ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం

మిగతా 5లో



# అందోల్ నియోజకవర్గం ను అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా లక్ష్యం





- సింగూరు ను100 కోట్లతో టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం
- ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా ఎవరికి ఏ టైంలో పదవి ఇవ్వాలో ఆ టైంలో ఇస్తా ం
- జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో మంత్రి రాజనర్సింహ

మిగతా 4లో

## రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యాన్ని పరిశుభ్రం చేసి విక్రయించి మద్దతు ధర పొందాలి కలెక్టర్

- వరి కోతల ప్రకారం సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం
- ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి.
- నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు.
- స్వయంగా తూర్పాల్ మిషన్ లో వడ్లు పోసి ధాన్యాన్ని శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు

మెదక్ పాతూరు ఐ.కె.పి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీలో కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో



## మంత్రికి సన్మానించిన రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏసయ్య



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్:** అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట డివిజన్ లో గురువారం నాడు నిర్వహించిన ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారం లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వం పేదల ప్రభుత్వం : శాసనసభ్యులు
# 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

- పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ శాసనసభ్యులు
- మెదక్ బాలనగర్ ప్రాంతంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం





మిగతా 4లో

## నాలా పూడిక తీత పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పుష్పా నగేష్



మిగతా 5లో

# చల్మెడలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ

## : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు, గురువారం హాజరై భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలను మరింత అభివృద్ధి బాటలో తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఎంపీడీవో రాజిరెడ్డి,విద్యుత్ శాఖ ఎస్.ఇ శంకరయ్య,రామాయంపేట ఏడిఈ ఆదయ్య,డిఈ గరుత్మంతా రాజు,ఏఇ గణేష్,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ





రాములు, మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ ముత్యం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్, తుమ్మల రమేష్,రాజిరెడ్డి,కాకి రాజయ్య,నసీరుద్దీన్,పంజా మహేందర్,మధుసూదన్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, అబ్బా రెడ్డి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గుమ్మల అజయ్, సులేమాన్,బొమ్మనమల్లేశం, బోయిన చంద్రం,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో సహాయ కేంద్రము ఏర్పాటు

## సమస్యల పరిష్కారం కోసమే : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్: –సహాయ కేంద్రము లో కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారుల యొక్క వివరాలు తెలుసుకొని సంబంధిత సెక్షన్ కి పంపించడం జరుగుతుందనీ తాసిల్దార్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు కార్యాలయానికి వచ్చినప్పుడు ఇబ్బంది కలగ కుండా ఉండేందుకే సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని. భూ సమస్యలు. కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాలు. వివిధ రకాల రెవెన్యూ సేవలు గురించి తెలుసుకోవడానికి దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. సహాయ కేంద్రం కౌంటర్లో జూనియర్ అసిస్టెంట్ జయశ్రీ. ధనరాజ్. అందుబాటులో ఉంటారని తాసిల్దార్ తెలిపారు

# నేడు వారి ధాన్యం కొనుగో లు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

## : బి ఆర్ ఎస్ కొల్చారం మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్



కొల్చారం మేజర్ న్యూస్: నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండల రైతు సోదరులకు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు కార్యకర్తలకు నేడు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సంగాయపేట, వసురం తండ, అంసాన్పల్లి,నాయిని జలాల్పూర్, కొంగోడు మరియు వరిగుంతం గ్రామాలలో మన ప్రియతమ నాయకురాలు నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కరకమలములతో వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుంది . కావున ఇట్టి కార్యక్రమానికి కొల్చారం మండలంలోని మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు ప్రస్తుత సింగిల్ విండో చైర్మన్లు బారాస నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగల రని మనవి. రాంపల్లి గౌరీ శంకర్ కొల్చారం మండలం బారాస అధ్యక్షులు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట సంగాయిపేట పాదయాత్రలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలం సంగాయిపేట నుండి రంగంపేట వరకు నిర్వహించిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణపై తన దృఢ నిబద్ధతను మరోసారి వ్యక్తం చేశారు. ఆవుల రాజిరెడ్డి గ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కల్పించే గొప్ప పాఠశాల అని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం పెంచేందుకు ప్రత్యేక చర్చా వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. యువత రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, మినీ సదస్సులు, విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. మహిళలు, దళితులు, గిరిజనుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర" దేశవ్యాప్తంగా ఐక్యతకు నాంది పలికిందని, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తామని తెలిపారు"జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదాలతో



రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి డిసిసి మహిళా అధ్యక్షురాలు గంగాభవాని కొల్చారం మండలం అధ్యక్షులు నాగుల గారు మల్లేష్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్ మాజీ సర్పంచు లు బండి సుజాత మన్నే రాములు నెల్లి రాములు యేళ్లు గారి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ బాలరాజు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన స్వామి గౌడ్, అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో దయ హృదయంతో స్పందించి వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి 25 కేజీల బియ్యం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మణ్ గౌడ్, భూమాగౌడ్,యాద గౌడ్,జేల్ల బాల్ రాజా గౌడ్, బుచ్చయ్య,అతికం సుమంత్,యాడారం నారా గౌడ్,వెంకట్ గౌడ్,రాజు నాయక్,మహేందర్ నాయక్, ఉపసర్పంచ్ బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 21 మ్యానువల్ రైయిన్ గేజ్ 36 ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ తనిఖీచేశాం

## : మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి




చిన్నశంకరంపేట:మేజర్ న్యూస్... రాష్ట్ర సంచాలకులు అర్థ గణాంక శాఖ వారి సూచనల ప్రకారం మెదక్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి యం. బద్రినాథ్ శంకరంపేట (రా) మండలం లోని మాన్యువల్ రెయిన్ గేజ్, ఆటోమేటిక్, వెదర్ స్టేషన్ ను తహసీల్దార్ యంఏ. మన్నన్ తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి మాట్లాడుతూ, జిల్లాలోని 21 మండలాలలో గల 21 మాన్యువల్ రెయిన్ గేజ్ మరియు 36 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ లను తనిఖీ చేయవలసిందిగా ఆదేశించగా మెదక్ జిల్లాలోని ముగ్గురు డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారులను ఆదేశించారు. దీంతో ముగ్గురు ఘనంగా అధికారులతో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో మెదక్ డివిజినల్ డిప్యూటీ గణాంక అధికారి బి. రవి, ఏఎస్ం ఏలియా పాల్గొన్నారు.

# శివశంకర్ స్వామికి ఘనంగా సన్మానించిన

## గ్రామ మాజీ సర్పంచ్ దండు నాగార్జున మరియు గ్రామ పెద్దలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఔరంగ నగర్ గ్రామానికి చెందిన మడు పతి శివశంకర్ స్వామి శ్రీశైలంలోని వేద పాఠశాలలో ఆరు సంవత్సరాలుగా వేదాంతంలో పట్టభద్రలుగా పట్టా పొందిన సందర్భంగా ఔరంగానగర్ తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున మరియు గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించడం జరిగింది మాజీ సర్పంచ్ నాగార్జున మాట్లాడుతూ తమ గ్రామంలో ఇంతవరకు ఎవరు కూడా వేద పాఠశాలలో పట్టపొందిన వారు లేరు కావున శివశంకర్ వేదంలో ప్రావీణ్యం సంపాదించడం తమకు ఎంతో సంతోషమని శివ శంకర్ స్వామి యొక్క సేవలు తమ గ్రామానికి అందించాలని కోరుతూ వారిని అభినందించారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరేందర్ పాటిల్ బి ఆర్ ఎస్ వి రైకోడ్ మండల్ అధ్యక్షులు నరేష్ కుమార్ గ్రామ ప్రజలు పెద్దలు రాజేందర్ పటేల్ మచ్చుకురి నాగేశ్వర్ అంజయ్య నవీన్ ఇందు పాటిల్ నారాయణ బక్కయ్య బసవయ్య స్వామి ఇస్మాల్ అంజి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి : గుంటి లక్ష్మణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై సిలిండర్ ఏర్పాటు చేసి నినాదాలు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, ఢీజిల్ ధరలను ఇష్టం వచ్చినట్లు పెంచుతూ పెను భారాలు మోపు తుందని ఆయన ధ్వజమెత్తారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తోందని దుయ్యబట్టారు. గ్యాస్ సిలిండర్ పైన అదనంగా మరో 50 రూపాయలు పెంచిందని, పెట్రోల్, డీజిల్ ధరలు పదే పదే పెంచుతూ సామాన్యల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఒక వైపు ప్రపంచ మార్కెట్లో డీజిల్, పెట్రోల్ బ్యారెల్ ధరలు తగ్గు ముఖం పడుతుంటే, మన దేశం లో మాత్రం ఈ రకంగా అడ్డగోలుగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధర పెంచడం ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక నిర్ణయంగా సిపిఎం పార్టీ భావిస్తుందన్నారు. ఇకనైనా పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కృపా సాగర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, కొండల్ సరోజ, సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి తెనాలి డబుల్ హార్స్ మిల్లెట్ మార్వెల్స్

**-తృణధాన్యాల ఉత్పత్తుల విభాగంలోకి తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ -దశలవారీగా విదేశాలకు మిల్లెట్ మార్వెల్స్ -గ్రూప్ సీఎండీ మునగాల మోహన్ శ్యామ్ ప్రసాద్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పప్పులు, ధాన్యాల విక్రయంలో ఉన్న తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ తాజాగా తృణ ధాన్యాల ఉత్పత్తుల విభాగం లోకి మిల్లెట్ మార్వెల్స్ పేరు తో ప్రవేశించింది.

ఈ బ్రాండ్ కింద ధాన్యాలు, నూడుల్స్, కుకీస్, రెడీ టు కుక్ విభాగంలో 18 రకాల ఉత్పత్తులను ఆఫర్ చేయనుంది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జేఎండీ, మిల్లెట్ మార్వెల్స్ చైర్మన్ డాక్టర్ సంగీత రెడ్డి చేతుల మీదుగా వీటిని మార్కెట్లోకి విడుదల చేసింది. హెల్త్ మిక్సెస్, డయాబెటిక్ ఫ్రెండ్లీ మిక్సెస్, సెమోలినా, పాస్తా, నట్స్ ఫ్రీజ్ డ్రైడ్ ఫ్రూట్స్, వెజిటబుల్స్ వంటివి దశలవారీగా మార్కెట్లోకి తేనున్నట్టు తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సీఎండీ మునగాల మోహన్ శ్యామ్ ప్రసాద్ ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

ఆర్గానిక్ ఉత్పత్తులు సైతం రానున్న రోజుల్లో విడుదల చేస్తాం..

విదేశాలకు మిల్లెట్ మార్వెల్స్..తొలుత తెలుగు రాష్ట్రాల్లో మిల్లెట్ మార్వెల్స్ ఉత్పత్తులను ప్రవేశపెడతామని మోహన్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు. 'యూఎస్ఏ, కెనడా, న్యూజీలాండ్, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలకు ఈ ఉత్పత్తులను ఎగుమతి చేస్తాం. రాబోయే 3 సంవత్సరాలలో గ్రూప్ ఆదాయంలో 5 శాతం మిల్లెట్ మార్వెల్స్ ద్వారా సమకూరుతుందని భావిస్తున్నాం. 2024%-%25లో సంస్థ సేల్స్ టర్నోవర్ రూ.535 కోట్లు దాటింది. మూడేళ్లలో నాలుగు అంకెల స్థాయికి టర్నోవర్‌ను చేర్చాలన్నది లక్ష్యం. 2005లో కంపెనీ ప్రస్థానం మొదలైంది. బ్రాండెడ్ కమాడిటీస్ రంగంలో మార్కెట్ లీడర్‌గా నిలిచాం. 12 దేశాల్లో అడుగుపెట్టాం. భారత్‌లో 15 రాష్ట్రా లోని కస్టమర్లకు చేరువయ్యాం. పప్పులు, ధాన్యాలు, రెడీ



టు ఈట్, రెడీ టు కుక్ స్నాక్స్, డ్రై ఫ్రూట్స్, చాకొలేట్స్ విక్రయిస్తున్నాం' అని వివరించారు. తెనాలి డబల్ హార్స్ ఉత్పత్తులు జనరల్ ట్రేడ్, మోడరన్ ట్రేడ్, ఈ-కామర్స్, క్విక్ కామర్స్ ద్వారా వినియోగదారులకు అందజేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా త్వరలో బ్రాండెడ్ అవుట్ లెట్ ల ద్వారా కస్టమర్ లకు మరింత అందుబాటులోకి రానున్నామని వివరించారు.

## ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మవద్దు

### సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునే లబ్ధిదారులు ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మ వద్దని సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మార్వో కార్యాల యానికి వచ్చే లబ్ధిదారులు దళారులను నమ్మకుండా నేరుగా అధికారులు, సిబ్బందిని కలవాలని...ఇన్కమ్, క్యాస్ట్ దరఖాస్తు చేసుకున్న వారు సరైన ధ్రువపత్రాలు ఉంటే ఎలాంటి ఆటంకం లేకుండా తాము సర్టిఫికెట్లను త్వరితగతిన జారీ చేస్తామన్నారు.కార్యాలయం బయట కొందరు దళారులు తిష్ట వేసి ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే ప్రజలను మభ్యపెట్టి తాము ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లను త్వరగా చేపిస్తామని చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని... అలాంటి వారిని నమ్మి నగదు ఇచ్చి ప్రజలు మోసపోవద్దని ఎమ్మార్వో పాండు నాయక్ వెల్లడించారు. అని అర్హతలు ఉన్న ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి మా సిబ్బంది ఎవరైనా లంచం అడిగితే తన దృష్టికి తీసుకురావాలని తానులేని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లొచ్చు అని ఆయన స్పష్టం చేశారు. బ్రోకర్లు, దళారులను అరికట్టేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు.. ఎవరైనా ఎమ్మార్వో కార్యాలయంలో దళారులు తిష్ట చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మార్వో పాండు నాయక్ హెచ్చరించారు.

## ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో వైట్‌థాన్ 2025

**- కంటి క్యాన్సర్‌పై అవగాహనకు పరుగు**

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ మే 18న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో వైట్‌థాన్ 2025 రన్‌ను నిర్వహించనున్నది. కంటి క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించేందుకు, పేద పిల్లల చికిత్సకు నిధుల సేకరణ కోసం ఈ రన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అధికారిక మస్కట్‌గా 'పియర్లీ'ను ప్రకటించారు.వివిధ స్థాయుల రన్స్ (21కేఎం హాఫ్ మ్యారథాన్, 10కేఎం, 5కేఎం, ఫన్ రన్స్) ద్వారా ఈ కార్యక్రమం కంటి ఆరోగ్యంపై దృష్టిని పెంచేలా ఉండనుంది. గతం లోని రన్స్ ద్వారా మూడు వేలకు పైగా పేద పిల్లలకు ఉచిత చికిత్స అందించగా, 90 శాతం వరకు ప్రాణాలు రక్షించగలిగారు.



ఊరేగింపు : శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవాలో భాగంగా 4వ రోజు సీతారాములు గరుడ వాహన రథ సేవ ఊరేగింపు శ్రీ రామ భక్త సమాజం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో లో భాగ్యనగర్ జిల్లా యువమోర్చా వై. ప్రమోద్ కుమార్, శ్రీకాంత్ యాదవ్,పెద్ది యాదవ్,నవీన్ యాదవ్,రాహుల్ కిశోర్ యాదవ్,,సునీల్ యాదవ్,మనీష్ యాదవ్ పాల్గొన్నరు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# 11న ఆర్ కృష్ణయ్యకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్సి అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 50 ఏండ్లుగా ఆర్ కృష్ణయ్య బీసీ, ఎస్సీ ,ఎస్టీ వర్గాల పిల్లల సంక్షేమం కొరకు ఉద్యమాలు చేస్తూ విజయాలు సాధిస్తున్నదుకు గాను ఈ సంవత్సరం మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు 20 25 తో పాటు లక్ష రూపాయలు నగదును ప్రధానం చేస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని విద్యానగర్లోని బీసీ భవన్ లో సాయంత్రం 5 గంటలకు ఈ అవార్డు ప్రదానం చేస్తామని తెలిపారు. ఆయన రాజ్యసభ సభ్యులుగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎనలేని సేవలు గత 50 ఏండ్లుగా పాటుపడుతున్నారని, 12 వేలకు పైగా ఉద్యమాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారని వివరించారు. బిసి విద్యార్థుల కోసం 2000 జీవోలు తెచ్చారని , ఈరోజు బీసీలు చదువుతున్నారంటే ఆయన పోరాడి 15 వందల గురుకుల పాఠశాలలు పెట్టించారని అందులో 8 లక్షల మంది ఉచితంగా చదువుతున్నారని చేపారు. బిసి, ఎస్సీ, ఎస్టీలు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రాలలో కూడా ఈ ఉచిత స్కీములు లేవని వెల్లడించారు. అందులో చదివిన వారు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు శాస్త్రవేత్తలు అయ్యారని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగ సంఘాలు, యువజన, సంఘాలు,మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆర్ కృష్ణయ్యను శాలువా ,మెమొంటో, పూలమాలతో ఘనంగా సన్మానిస్తారని తెలిపారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపీ 46వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకునిరాష్ట్ర బిజెపీ అధికార ప్రతినిధి బండారు విజయ లక్ష్మి రాంనగర్ 230 నెంబర్ పోలింగ్ బూత్ సమీపంలో పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమమం లో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్ - మిడ్ టర్మ్ సెషన్ నేషనల్ సెమినార్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్ (ఐబిసి), న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయం మరియు వారి తెలంగాణ రాష్ట్ర శాఖ, రాష్ట్ర రోడ్లు %డ% భవనాల శాఖ సహకారంతో ఈ నెల 11, 12 తేదీలలో హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ ఎ సి), సైబరాబాద్ ప్రాంగణంలో "ఇన్నోవేషన్స్ ఇన్ బిల్డింగ్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్" అనే అంశంపై మిడ్ టర్మ్ సెషన్ మరియు నేషనల్ సెమినార్‌ను నిర్వహించబోతున్నారు.1992లో స్థాపితమైన ఇండియన్ బిల్డింగ్స్ కాంగ్రెస్, దేశంలో నిర్మాణ రంగానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి, నిర్మాణ నాణ్యతను మెరుగుపరచడానికే, తక్కువ వ్యయంతో సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన నిర్మాణ సాంకేతికతలను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ మిడ్ టర్మ్ సెషన్ ప్రారంభ సమావేశం ఏప్రిల్ 11, 2025 సాయంత్రం 4:30 గంటలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ , హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వికాస్ రాజ్, ఐ.ఏ.ఎస్., స్పెషల్ చీఫ్ సెక్రటరీ (రహదారులు %డ% భవనాలు శాఖ, తెలంగాణ రాష్ట్రం) హాజరవుతారు. అతిథులుగా శ్రీ హరిచందన దాసరి, స్పెషల్ సెక్రటరీ (రహదారులు %డ% భవనాలు), చిన్మయ్ దేవ్, జెరా చైతన్యరెడ్డి, ఇ. సూర్యప్రకాశ్, మెండు సత్యనారాయణ తదితరులు పాల్గొంటారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఏప్రిల్ 12, 2025 న నిర్మాణ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై ఐదు టెక్నికల్ సెషన్లు నిర్వహించబడతాయి. ఈ సెషన్లలో దేశవ్యాప్తంగా నుండి వచ్చిన ఐబిసి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రభుత్వ విభాగాల అధికారులు, ఇంజినీర్లు, నిపుణులు మరియు డెలిగేట్లు పాల్గొంటారు.ఈ రెండు రోజుల కార్యక్రమం ద్వారా నిర్మాణ రంగానికి సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వం మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నిర్మాణ విధానాలపై చర్చ జరుగుతుంది.

సూర్య
శుక్రవారం
11 ఏప్రిల్ 2025

# మా ప్రభుత్వం పేదల ప్రభుత్వం : శాసనసభ్యులు

◆ 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం ◆ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ శాసనసభ్యులు ◆ మెదక్ బాలనగర్ ప్రాంతంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇటీవల ప్రారంభించిన సన్న బియ్యం లబ్ధిదారుడు కట్రోత్ శివ ఇంట్లో సహ సహపంతి భోజనం మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ఈ సందర్భంగా స్థానిక మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మా ప్రభుత్వం పేదల ప్రభుత్వంని పేదల కోసం పరితపించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని ఉద్దేశ్యంతో వున్నారని తెలిపారు.అనంతరం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు.భవిష్యత్ లో విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందు కెళతామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ధ్యేయంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని శాసనసభ్యులు వెల్లడించారు.

అంతకుముందు నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ న ప్రారంభించారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ సీ శంకర్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గం ను అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

● సింగూరు ను100 కోట్లతో టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం
● ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా ఎవరికి ఏ టైంలో పదవి ఇవ్వాలో ఆ టైంలో ఇస్తా ం
● జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో మంత్రి రాజనర్సింహ




పుల్కల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి మండల్ పరిధిలోని తార్డాన్ పల్లి ఎక్స్ రోడ్ వద్ద ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారానికి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఆత్మ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి గారి మల్లారెడ్డి,ఆత్మ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆత్మ కమిటీ చైర్మన్, సభ్యులను పుల మాలలు వేసి, శాలువాతో సత్కరించరూ. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవవర్గం అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు పాటుపడుతున్నానని అందులో భాగంగా జేఎన్టీయూ, 170 కోట్లతో కెనాల్ సిసి పనులు సింగూర్ టూరిజం కోసం 100 కోట్లతో టూరిజం పనులు ప్రారంభించబోతున్నానని ప్రత్యేకంగా రైతులు వ్యవసాయం సమాజానికి కీలకం అన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయం దండగా కాదు పండగ అని పేర్కొన్నారు.గత ప్రభుత్వం లో సింగూరు ప్రాజెక్ట్ నిర్మించి సంగరెడ్డి జిల్లా ను శ్యాస్య శామలం చేశామన్నారు. సింగూరు కాలువలు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని 170కోట్లతో శాశ్విత పనులు చేసి పూర్తి చేస్తామన్నారు. నియోజక వర్గాల్లో ఎక్కడ అవసరం ఉందో అక్కడ పిహెచ్ సి,అంబులెన్స్,పోలీస్ స్టేషన్, కేజీవిబి,అందొల్ కు నర్సింగ్ కాలేజ్,ట్రామా సెంటర్,30పడకల హాస్పిటల్ తీసుకొస్తామన్నారు.

సింగూరు ను ఆహ్లాదంగా టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం అన్నారు.

ఆత్మ కమిటీలు వ్యవసాయం లో సాంకేతిక పద్ధతులు అనుసరించాలని ,నూతన వ్యవసాయ అవలంబిస్తున్న ప్రదేశాలు రైతులు సందర్శించి ,అమలు చేయాలన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆత్మ కమిటీలు పూర్తి చేస్తామన్నారు. ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ఏది రైతు ప్రభుత్వం అని




, రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం అని అన్నారు .ఈ కార్యక్రమం లో ఆర్డీవో పాండు, వ్యవసాయ అధికారి రమాదేవి, శివ ప్రసాద్,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గ్రంథాలయ చైర్మన్లు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజకీయ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న

## నియోజకవర్గ ఇన్చార్జ్ ధనలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య పాదయాత్ర ఉంటుందని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ పేరుతో ఈ కార్యక్రమం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్.పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ ర్యాలమడగు నాగదర్ కొత్తపల్లి దామరచెరువు గ్రామాలలో బుధవారం పాదయాత్ర ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధనలక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఈ యాత్ర గ్రామ గ్రామాలలో ప్రతి గడప గడపకు పాదయాత్ర ఉంటుందని మహాత్మా గాంధీ శతాబ్ద జయంతిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ సీనియర్ నాయకులు రాధా కిషన్ సేటు మాజీ



ఎంపిటిసి లింగారెడ్డి మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ శ్రీకాంత్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శీను నాయక్ జాల శంకర్ హనుమాన్లు బలరాం సాయిలు రాములు మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రజా సంక్షేమ పథకాల సమస్యల పరిష్కారనికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....కలెక్టర్ కార్యాలయంలో, ఇందిరమ్మ ఇల్లు, ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి ఎద్దడి నివారణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటన తెలిపారు.

ప్రజా సంక్షేమ కార్యక్రమాలైన రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ లో ఇబ్బందులు తలెత్తితే, ఇందిరమ్మ ఇళ్లపై ఏదైనా సమస్యలు ఉంటే, ఎల్ఆర్ఎస్, త్రాగునీటి సమస్యలు తలెత్తితే గ్రీవెన్స్ సెల్ నంబర్ 08455 276155 నెంబర్కు డయల్ చేసి సమస్యల పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. కార్యాలయ పని వేళల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# పిడుగుపాటుకు విద్యార్థి సంతోష్ మృతి



కొండాపూర్ మేజర్ న్యూస్: 0భారీ వర్షం... ఆకాశాన్ని చీల్చిన పిడుగు... ఒక్కసారిగా ఊహించని విధంగా యువ విద్యార్థి ప్రాణాన్ని కాజేసింది. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గురువారం ఉదయం ఈ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది.స్థానికంగా నివసించే సంతోశ్ (19), డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. రోజూ లాగే కళాశాలకు వెళ్లేందుకు ఇంటి నుండి బయలుదేరిన అతను, మార్గమధ్యంలో భారీ వర్షం పడటం చూసి సమీపంలోని చెట్టు కిందకి చేరి తడవకుండా ఉండేందుకు ప్రయత్నించాడు. అయితే అదే చెట్టుపై ఆకాశం నుంచి పిడుగు పడింది. ఒక్కసారిగా గాలి ఆగిపోయినట్టూ, కాలం నిలిచిపోయినట్టూ కనిపించింది. సమీపంలో ఉన్నవారు పరుగెత్తుకుంటూ వచ్చేసరికి సంతోశ్ జీవించటం లేదు.వారి కళ్లముందే...పిడుగుపాటు జరిగిన సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. హఠాత్‌గా జరిగిన ఈ సంఘటన అందరినీ కలచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



వారసుడిని కోల్పోయిన కుటుంబం... సంతోశ్ మృతితో ఆయన కుటుంబంలో విషాదం అలుముకుంది. తమ కుమారుడు కళాశాలకు వెళ్లి తిరిగిరాడనే వార్త వినగానే తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామస్థులు కుటుంబాన్ని ఓదార్చే ప్రయత్నం చేసినప్పటికీ, వారి కన్నీటి వరద ఆగలేదు. ఇదీ పిడుగుపాటు మృత్యుదండనం..! ప్రతి ఏటా వర్షాకాలంలో పిడుగులు పడటం సహజం. కానీ అవి ఇలా ప్రాణాలు తీస్తాయనేది ఎవ్వరూ ఊహించరు. ఈ ఘటనను పోలీసులు రిపోర్ట్ చేసి, పిడుగుపాటుకు సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ పరంగా కుటుంబంను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఆదాయం తగ్గి ఆదరణ కరవై

◆ ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు ◆ ఆటోడ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం
◆ అటకెక్కిన ఏడాదికి 12వేల ఎన్నికల హామీ ◆ ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్..... మూడు చక్రాల బండికి తగ్గిన ఆదాయం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నేడు ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. పథకం అమలుకావడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే కొంత మంది.. కొంత దూరం ప్రయాణాన్ని ఆటోల్లో మాత్రమే కొనసాగిస్తున్నారు.. మహిళ లకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నేడు ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. పథకం అమలు కావడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది.ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటు న్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే కొంత మంది.. కొంత దూరం ప్రయాణాన్ని ఆటోల్లో మాత్రమే కొనసాగిస్తున్నారు.మెదక్ జిల్లాలో , ఎంతో మంది ఆటో కార్మికులు ఆటో నడుపుకొని బ్రతుకుదెరువు కోసం జిల్లా కేంద్రానికి ఆటోలు నడుస్తాయి. ఆటో జీవనమే ప్రధానాధారంగా కుటుంబాలు పోషించుకుంటూ వచ్చే ఆదాయం తో ఆటో ఫైనాన్స్ చెల్లిస్తున్నారు. ఆటో ట్రిప్పులు తగ్గి పోవడంతో ఆదాయం తగ్గి అవస్థలు పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్దికంగాహ్ ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని మెదక్ జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ అధక్షులు కోరారు. మెదక్ జిల్లాలో ఆటో డ్రైవర్లు కు సహకారమందించి ఆదుకోవాలని



కోరు తున్నారు.ఆటోడ్రైవర్లకు రాజీవ్ యువశక్తి వికాసం పథకం అందించాలి : శేఖర్ ఆటో డ్రైవర్ ప్రభుత్వం ఆటో వాలాలను ఆదుకొని సమస్య లు పరిష్క రించాలి. ఏల్ల తరబడి ఆటో నడపడమే జీవనాధారంగా జీవిస్తున్నాం. మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణంతో పొద్దం తా ఉన్న ఆటో ఎక్కేవారు లేరు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి ఆటో వాలాల సామాజిక భద్రతకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి 12 వేల ఆర్థిక సాయం అందించి ఆటో కార్మి కుల కుటుంబాలను ఆదుకోవాలి. ఆటో డ్రైవర్లు ప్రబుతువంని వేడుకుంటున్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యాన్ని పరిశుభ్రం చేసి విక్రయించి మద్దతు ధర పొందాలి కలెక్టర్

● వరి కోతల ప్రకారం సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం ● ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి. ● నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు.
● స్వయంగా తూర్పాల్ మిషన్ లో వడ్లు పోసి ధాన్యాన్ని శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు , మెదక్ పాతూరు ఐ.కె.పి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీలో కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా పరిశుభ్రం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ మండలంలోని పాతూరులో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ , రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు ప్యాడి క్లీనర్ మిషన్లో వడ్లు పోసి శుభ్రపరిచారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దళారులకు





అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. జిల్లాలో రబీ సీజన్ కు గాను 480 కొనుగోలు కేంద్రాల ద్వారా వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచామని రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరచుకుని తేమ శాతం 17 ఉండేలా చూసుకుని విక్రయించిన ఎడల మద్దతు ధర లభిస్తుందని సూచించారు. తక్కువ టైంలోనే ధాన్యం డాడీ క్లీనర్స్ ద్వారా శుభ్రం చేయవచ్చని క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకోవడం జరిగిందని రైతులు ఇట్టి విషయాన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ధాన్యాన్ని శుభ్రపరుచుకోవాలి అన్నారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు . రూ.2320 సాధారణ రకానికి రూ.2300లి నిర్ణయించినందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.ఇక్కడ అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఐకెపి మహిళలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పూడిక తీత పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పుష్పా నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్: రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో ఉన్న నాలాలలో చెత్తను తొలగించడానికి మరియు శుభ్రం చేయించడానికి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా సుమారు 40.00 లక్షతో లింగంపల్లి కనుకుంటా నుంచి సాయి జ్యోతి నగర్ కాలనీ ఉ స్కేబావి వరకు ఉన్న నాలాలో డిసిల్టింగ్(నాలా పూడికతీత) పనులలో భాగంగా ఈరోజు స్థానిక కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్ మరియు కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.అలాగే ఈ ఎండాకాలంలో చెత్త చెదారం ఎక్కువ ఉండడంతో నాలా చుట్టుప్రక్కల ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో మరియు దోమల బెరడ నుంచి ప్రజలను రక్షించడానికి,రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది



కలగకుండా ఈ డిసిల్టింగ్ పనులు జరిపిస్తున్నాం అని కార్పొరేటర్ గారు తెలిపారు. వారితో బాల్ రెడ్డి,సత్యనారాయణ,అరుణ్ సింగ్,కిష్ట రెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీను,కృష్ణ శ్రీనివాస్ రెడ్డి,బలరాం, రాములు,బసవ రాజ్,బాగయ్య,రాజేశం,బాలు తదితరులు.

# వట్టిపల్లి మండల పరిసరాలలో గాలి, వాన



వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలం మరియు పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నాము రెండు గంటల తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయినది. అప్పటివరకు తీవ్ర ఎండగా ఉ ండి మబ్బులు కమ్ముకొని వచ్చి విపరీతమైన గాలి వీయడంతో పాటు వర్షం కురిసింది. ఈ వర్షం వలన జొన్నలు ,మక్కా ,మొదలగు పంటలకు విపరీతమైన నష్టం జరిగినది.

## కొండాపూర్ మీసేవా కేంద్రాన్ని
# ఆకస్మిక తనిఖీ చేసిన తాసిల్దార్ అశోక్




కొండాపూర్ మేజర్ న్యూస్:మండల కేంద్రంలో గల మీసేవా కేంద్రాన్ని గురువారం తాసిల్దార్ అశోక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తహశీల్ కార్యాలయానికి దరఖాస్తులను పంపేటప్పుడు రిజిస్టర్ తప్పకుండా నిర్వహించాలని అలాగే తాసిల్దార్ కార్యాలయానికి అప్లోడ్ చేస్తున్నప్పుడు ప్రతి పత్రాన్ని స్కాన్ చేయాలనీ వివిధ ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసేటప్పుడు అవసరమైన పత్రాలను తీసుకురావడానికి దరఖాస్తుదారులు సౌలభ్యం కోసం బ్యానర్ను ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా జనన, మరణ ధృవీకరణ పత్రాలు నమోదు చేయాలన్నారు ఈ తనిఖీలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ లో పై కప్పు ప్రమాదకర స్థితి



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్...: జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్లో భద్రతా లోపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిలింగ్ ఊడుతుండటంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి వందలాది మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్కి వస్తుంటారు. ఈ తరుణంలో సిలింగ్ ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని, దీనివల్ల తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
11 ఏప్రిల్ 2025

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

● రక్త దానం చేద్దాం - ప్రాణదాతలుగా నిల్దుద్దాం ● ఆరవ సారి రక్త దానం చేసిన ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమ వంతుగా చేతనైనంతలో ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ఆభావం వ్యక్తం చేశారు. సామాజిక కార్యకర్తగా, ఆధ్యాత్మిక వేత్తగా తాను అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని, తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాఇక కార్యకర్త చేపూరి శంకర్ అభినంనీయులని ఆయన పేర్కొన్నారు. మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో గురువారం బిఎస్‌రెడ్డినగర్ ఎస్ఎఫ్‌సి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరంలో పాల్గొన్న ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ రక్త దానం చేశాడు. తాను ఆరవ సారి రక్తదానం చేస్తున్నానని. సమాజ హితం కోసం మళ్లీ, మళ్లీ రక్త దానం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రక్తదానం చేసిన సతీష్‌కుమార్‌గౌడ్‌ను అభినందించిన డిసిపి ప్రశంసా పత్రం అందజేశారు.

## మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన

● స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసిన యువత ● శిబిరాన్ని ప్రారంభించిన అడిషనల్ డి.సి.పి హైదరాబాద్ సిసిఎస్ గాదరి మనోహర్

● సామాజిక కార్యకర్త శంకర్‌ను అభినందిస్తు సత్కరించిన డిసిపి గాదరి మనోహర్ ● రక్తదాతలకు ప్రశంసా పత్రలు అందజేసిన డిసిపి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో తలసేమియా రోగుల కోసం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఎఫ్.సి కాలనీలో సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ లో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరాన్ని అడిషనల డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (హైదరాబాద్ సిసిఎస్ ) గాదరి మనోహర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, కిడ్నీ డయాలసిస్ బాధితులు, తలసేమియా వ్యాధిగ్రస్తులు, ప్రమాదాలకు గురైన వారు, బైపాస్ సర్జరీ రోగులు, కాన్సర్ పేషెంట్స్ సకాలంలో రక్తం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. రక్త దానం చేసినయుకులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మెగా రక్త దాన శిబిరం నిర్వహించిన చేపూరి శంకర్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం చేపూరి శంకర్ మాట్లాడుతూ సకాలంలో రక్తం అందకపోవడం వల్లవేలాది మంది తలసేమియా బాధితులు చనిపోతున్నారని, వారికి రక్తం అందించడం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశామని 38 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడంలో యువత ఎల్లపుడు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, వనస్థలిపురం డివిన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిపాక సంజయ్‌కుమార్, సిద్దార్ధకుమార్, కాలనీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణ, సుధాకర్ శర్మ, కట్ట బాలరాజు, వై.యాదయ్య, కొంగరి నర్సింహ్మా, చేపూరి సునీత, యోగిత, కిరణ్, సందీప్, మేరీ విజయ్, రెడ్ క్రాస్ నుండి డాక్టర్ జనార్దన్‌రెడ్డి, మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన ధరలు తగ్గించాలి

- కేంద్రం నియంతపోకడలను తగ్గించాలి - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని, ప్రధాని నియంత పోకడలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు హయత్ నగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దక్షిణ, ఉత్తర రాష్ట్రాల మధ్య వివక్ష చూపిస్తూ రెండు ప్రాంతాల మధ్య విద్వేషాలు పెంచే చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ, ఎలక్షన్ కమిషన్ తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్షాలను లొంగదీసుకోవడానికి ఉపయోగించుకుంటుందని మండిపడ్డారు. దేశంలోని సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురాకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ల తెచ్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజావ్యతిరేఖ నిర్ణయాలను తీసుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్‌రెడ్డి, ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి రమావత్ సక్రు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సుజాత, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మాధవరెడ్డి, ఆదిలక్ష్మి, శివజ్యోతి, యమునా, సౌజన్య, సుశీల, నాగరాజు, శ్రీకాంత్, సరేందర్, సరిత, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో భాగంగా హైదర్ నగర్ నుంచి ఆల్వాల్ వరకు ఉన్న 1200 ఎంఎం డయా ఎంఎస్ గ్రావిటీ మెయిన్ పైపులైనుకు షాపూర్ నగర్ వద్ద మరమ్మతు పనులు చేపడు తున్నారు.కావున , 12 ఏప్రిల్ 1శనివారం ఉద యం 6 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఈ పనులు జరుగుతాయి. కావున ఈ 15 గంటల పాటు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-12 పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. అంతరాయం ఏర్పడు ప్రాంతాలు: 1. ఓ అండ్ ఎం డివిజన్-12 (షాపూర్ నగర్): షాపూర్నగర్, సంజయ్ గాంధీ నగర్, కలావతి నగర్, హెచ్ఎంటి సొసైటీ, హెచ్ఏఎల్ కాలనీ, టిఎస్ఐఐసి కాలనీ, రోడమేస్త్రి నగర్, శ్రీనివాస్ నగర్, ఇందిరానగర్, గాజులరామారం, శ్రీ సాయి హిల్స్, దేవేందర్ నగర్, కైలాస్ హిల్స్, బాలాజీ లేఅవుట్, కైసర్ నగర్, గాజులరామారం గ్రామం ప్రాంతాలు.

## యువతి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః కాలేజీకి పరీక్ష రాసేందుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన యువతి అదఋశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ సాయినగర్ కాలనీకి చెందిన కాట్రోవత్ లాలు కూతురు మమత దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ కాలేజీలో బీకాం సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈనెల 9వ తేదీన ఉదయం కాలేజీలో ఎగ్జామ్ ఉందని చెప్పి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె ఫోన్‌కు కాల్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తోంది. దీంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఆటోనగర్ చలివేంద్రం ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఆటోనగర్ ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ మరియు టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కొండా కబుష్ణ, జగన్, రవికుమార్, సత్యనారాయణ, బాలకబుష్ణ, బాబా, బీజేపీ నాయకులు వెంకటరమణ, శ్రీధర్ గౌడ్, గుండె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా నిర్వహించిన శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ

## మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్ జన్మదిన వేడుకలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో గురువారం నాడు మండల నాయకుల ఆధ్వర్యంలో శ్రీ వీరభద్దేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని పలువురు నాయకులు దీవించారు ఈయొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్, మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్, మరియు మండల నాయకులు బస్వరాజ్ పాటిల్, మల్లు పాటిల్, టోపాల రాములు, రాయికోడ్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని పూసల గల్లి తొమ్మిదవ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సరళ రామచంద్ర చారి గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని






తీసుకోవాలని సూచించారు.. పౌష్టికాహారానికి సంబంధించిన పలు కూరగాయలను అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఅర్ఎఫ్ చెక్కును అందజేసిన

## మాజీ సర్పంచ్ నవీన్ కుమార్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరంలాంటిది అని జంమ్గి గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ తెలిపారు మండలంలోని జంమ్గి గ్రామానికి చెందిన ఒగ్గు బీర్ గోండ కు మంజూరైన 37,500 రుపాయల చెక్కు లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కును గురువారం నాడు వారికి జంమ్గి గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ చేతుల మీదగా లబ్ధిదారునికి పంపిణీ చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతో చేయుతనిస్తుందన్నారు.అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అని వారు తెలిపారు ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన వారికి సిఎంఅర్ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, జంమ్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దత్తు, నాయకులు లక్ష్మణ్, వెంకట్, సుభాష్, ఇసుఫ్ పూర్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## : సిఐటీయు డివిజన్ నాయకులు సతీష్



కంగ్టి మేజర్ న్యూస్....గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కంగ్టి ఎంపిడిఓ సత్తయ్య గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు సతీష్ మాట్లాడుతూ... పెరిగిన ధరలకు అనుగుణంగా గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం 26 వెలు ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని ఈ నెల 19 తర్వాత ఎప్పుడైనా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చించారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడి కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేసి,కార్మికులకు నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శివరాజ్,గ్రామ పంచాయితీ కార్మికులు విద్యావతి,మాధప్ప, నాగమ్మ,రత్నమ్మ,శ్రీనివాస్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు బదిలీతో ఇబ్బందులు

కొండాపూర్ మేజర్ న్యూస్: తహసిల్దార్ కార్యాలయంలో ముగ్గురు అధికారులు బదిలీ కావడంతో వివిధ పనులపై వచ్చే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉప తాసిల్దార్ బదిలీపై వెళ్లారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సస్పెండ్ కావడంతో మరో ఆర్ ఐ . సీనియర్ అసిస్టెంట్ లేకపోవడంతో కార్యాలయానికి పనులపై వచ్చే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తహసిల్దారు. ఒక్కరే అన్ని పనులు చూసుకోవాల్సి వస్తుంది. బదిలీపై వచ్చిన అధికారులు వెంటనే బాధ్యతలు స్వీకరించలి, సీనియర్ అసిస్టెంట్. ఆర్ ఐ లను మండలానికి త్వరగా వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు ప్రజలు కోరుతున్నారు.

# శివాయ పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డిఓ రమాదేవి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....వి ఎని ఎన్ పరిధిలోని మెదక్ శివాయిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి సంబంధిత అధికారులు కలిసి ప్రారంభించారు. ఆర్డిఓ రమాదేవి స్వయంగా ధాన్యాన్ని శుభ్రం చేసే యంత్రంలో వేసి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని అన్నారు.దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బొనస్ ఇస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను విజయవంతం చేయండి

## విద్యార్థుల చేతుల మీదుగా మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి టీ. రాజేష్ బీవిద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25 ,26, 27 ,తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర అవుతున్న కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు పెండింగ్లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు రాష్ట్రానికి ఇప్పటీ వరకు విద్యశాఖ మంత్రి లేరన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్, స్వరాజ్, యోగి, విష్ణు, గణేష్, వరుణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

11 medak3_Layout 1 10-04-2025 22:27 Page 1



# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది

### సన్నబియ్యం పండించి... బోనస్ అందుకొండి : రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ - జోగిపేట లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

అందోల్ మేజర్ న్యూస్: సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయేలా ఈ పథకం అమలు చేసామని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి సన్నబియాలు అందించి తీరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన అని, దానికోసం రైతులకు సన్నాల కోసం ప్రోత్సాహ మిస్తున్నామని, రైతులు సన్నావడ్లను పండించి ప్రభుత్వానికి అందించి ప్రభుత్వం అందించే బోనస్ ను పొందాలని సూచించారు.మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేదాలను నడిపిస్తున్నమన్నారు, సింగూర్ కాలువ ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామన్నారు. అలాగే ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు, సన్నాళ్లకు 500 బోనస్ కచ్చితంగా ఇచ్చి తీరుతాం అన్నారు,

### శివపార్వతుల కల్యాణానికి హాజరైన మంత్రి దామోదర....

జోగినాథ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శివ పార్వతుల కల్యాణోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రథోత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘన స్వాగతం పలికారు. ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మంత్రి దామోదరకు రథోత్సవ కమిటీ సభ్యులు







జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, అడిషనల్ కలెక్టర్ మాధురి, ఆర్ డివో పాండు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, తహసీల్దార్ ఉమా శంకర్, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్ రెడ్డి, రథోత్సవ కమిటీ సభ్యులు ఆకుల మాణయ్య పీ శివశేఖర్, డి.శివ శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు ఎస్.సురేందర్ గౌడ్, రంగ సురేష్, పీ.రేఖా ప్రవీణ్, వెంకటేశం, దుర్గేష్, లక్ష్మణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు



రాయికోడ్ మేజర్ న్యూస్... ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ మంజుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులు గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఆట పాటలు మరియు చదువు నేర్చుకొని పై చదువుల కొరకు కొంత మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలకు పంపడం జరిగిందని అంగన్వాడి టీచర్ మంజుల తెలిపారు.అనంతరం విద్యార్థులు పాటలు పాడి, ఆటలు ఆడటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖదీర్, మరియు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్వేత, కమలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేరుకే గ్రేడ్ వన్ మున్సిపాలిటీ.
# చిన్నపాటి వర్షానికి జలమయమైన రహదారులు

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.....సంగారెడ్డి లో చిన్నపాటి వర్షానికి రహదారులు చెరువులు తలపిస్తున్నాయి. గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద ప్రధాన రహదారి పూర్తిగా జలమయమైంది. పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాల్సిన గ్రేడ్ వన్ మున్సిపాలిటీ పేరు మాత్రం గొప్పగా ఉన్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. వర్షపు నీరు సరిగా వెళ్లే కాలువలు లేకపోవడంతో రోడ్డుపై నిలిచిపోయిన నీరు వాహనదారులకు తలనొప్పిగా మారింది. చిన్నపాటి వర్షమే పడినా రహదారులు చెరువులను తలపిస్తున్నాయనే స్థాయిలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ రోడ్డు పక్కన సరైన డ్రైనేజ్ సదుపాయం ఉంటే ఇలాంటి పరిస్థితి రాదు. మున్సిపాలిటీ అధికారులు కనీసం స్పందించడంలేదు," అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి వర్షాకాలంలోనే ఇదే కథ కొనసాగుతుండటంతో ప్రజలు అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పట్టణ అభివృద్ధి మాటల్లో మాత్రమే పరిమితమవుతోందని, సమస్యలు ఎదురైనా పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.అంతకంటే దురదృష్టకరం ఏమిటంటే, ఇటువంటి పరిస్థితులు పునరావృతం కావడం కొత్తకాదు. అయినప్పటికీ పరిష్కారం వైపు మున్సిపాలిటీ దృష్టి సారించకపోవడమే ప్రజల్లో అసహనానికి కారణమవుతోంది.వర్షం వచ్చిన ప్రతీసారీ ఇదే కష్టమా? అనే ప్రశ్న ప్రస్తుతం





సంగారెడ్డి ప్రజల నోట విరుచుకుపడుతోంది. సంగారెడ్డి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సంగారెడ్డిలో తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ
### - సేవల అమలుపై ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్..జిల్లాలో ప్రజా సేవల అమలుపై అధికారులు గట్టి పట్టు సాధిస్తున్నారు. తాజాగా సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డిఓ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అందిస్తున్న సేవలపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలను, సిబ్బందిని ఆర్డిఓ ప్రశ్నించారు. వారి నుంచి సేవల ప్రగతిని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకే ఈ తనిఖీ నిర్వహించినట్టు ఆయన తెలిపారు.త్వరిత సేవలే లక్ష్యంగా సూచనలు ప్రజలకు అవసరమైన అన్ని సేవలను వీలైనంత త్వరగా, పారదర్శకంగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించిన ఆర్ డి ఓ, ప్రజలకు అవాంఛనీయ ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.సేవలపై సంతృప్తి తహసీల్దార్ కార్యాలయంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్డిఓ రవీందర్ రెడ్డి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిరంతర ప్రయత్నాలు అవసరమన్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ దేవదాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కూచారంలో 12 న హనుమాన్ జయంతి

తూప్రాన్ మేజర్ న్యూస్: శనివారం కూచారం గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలకు మిమ్మల్ని ప్రత్యేకంగా కూచారం గ్రామ రామాలయ%ం% హనుమాన్ జయంతి .ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత , గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి , మాజీ జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ ,నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి , ఎంపిపి పురం నవనీత రవి ముదిరాజ్ పాటు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, బిఆర్ఎస్ నాయిని ఉదయరంజన్ గౌడ్ తెలిపారు.

## వేదంలో ప్రావిణ్యానికి గాను శివ శంకర్ స్వామికి ఘనంగా సన్మానం

రాయికోడ్ మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఔరంగ నగర్ గ్రామానికి చెందిన మడు పతి శివశంకర్ స్వామి శ్రీశైలంలోని వేద పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా వేదాంతంలో పట్టభద్రలుగా పట్టా పొందిన సందర్భంగా గురువారం నాడు ఔరంగానగర్ తాజా మాజీ సర్పంచ్



దండు నాగార్జున మరియు గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించడం జరిగింది.మాజీ సర్పంచ్ నాగార్జున మాట్లాడుతూ తమ గ్రామంలో ఇంతవరకు ఎవరు కూడా వేద పాఠశాలలో పట్టపొందిన వారు లేరు కావున శివశంకర్ వేదంలో ప్రావీణ్యం సంపాదించడం తమకు ఎంతో సంతోషమని శివ శంకర్ స్వామి యొక్క సేవలు తమ గ్రామానికి అందించాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరేందర్ పాటిల్,బిఆర్ఎస్వి రైకోడ్ మండల అధ్యక్షులు నరేష్ కుమార్, గ్రామ ప్రజలు పెద్దలు రాజేందర్ పటేల్, మచ్చుకురి నాగేశ్వర్,అంజయ్య, నవీన్,ఇందు పాటిల్, నారాయణ, బక్కయ్య,బసవయ్య స్వామి, ఇస్మాల్,అంజి, కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు